# కన్న తల్లే సూత్రధారి

బాలిక హత్యాయత్నం కేసులో వీడిన మిస్టరీ

- వివాహేతర సంబంధానికి అడ్డుగా ఉందని..
- ప్రియుడితో కలిసి బాలికపై దారుణం
- జాన్కంపేట్‌కు తీసుకెళ్లి హతమార్చేందుకు యత్నం
- ముగ్గురు నిందితుల అరెస్టు, రిమాండ్‌కు తరలింపు

వినాయక్‌నగర్, మే 25: ఎడపల్లి ఠాణా పరిధిలో వెలుగు చూసిన బాలికపై హత్యాయత్నం కేసులో మిస్టరీ వీడిపోయింది. వివాహేతర సంబంధానికి అడ్డుగా ఉందన్న కారణంతో కన్నతల్లే కూతుర్ని హతమార్చేందుకు యత్నించినట్లు తేలింది. ప్రియుడితోపాటు మరో వ్యక్తి సహకారంతో ఆ ఘాతుకానికి పాల్పడినట్లు పోలీసుల విచారణలో వెలుగుచూసింది. ముగ్గురు నిందితులను శనివారం అరెస్టు చేసిన పోలీసులు రిమాండ్‌కు తరలించారు. పోలీసుల కథనం ప్రకారం.. ఎడపల్లి మండలం జాన్కంపేట్ గ్రామ శివారులోని నిజాంసాగర్ కెనాల్ కట్టపై ఓ బాలిక శుక్రవారం అపస్మారక స్థితిలో పడి ఉండడాన్ని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారమిచ్చారు. తీవ్ర గాయాలతో ఉన్న ఆమెను నిజామాబాద్ దవాఖానకు తరలించారు. జిల్లాలో కలకలం రేపిన ఈ ఘటనను సీరియస్‌గా పరిగణించిన సీపీ కల్మేశ్వర్ సింగేనవార్.. ప్రత్యేక బృందాన్ని రంగంలోకి దించారు. అడిషనల్ డీసీపీ శేషాద్రినిరెడ్డి పర్యవేక్షణలో బోధన్ ఏసీపీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎడపల్లి ఎస్సై వంశీకృష్ణారెడ్డి చేపట్టిన దర్యాప్తులో విస్తుగొలిపే విషయాలు బయటకొచ్చాయి. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఎల్లమ్మగుట్ట ప్రాంతానికి చెందిన ఓ మహిళకు, ఆటోడ్రైవర్ అల్తాఫ్‌తో వివాహేతర సంబంధం ఏర్పడింది. అయితే, తమ బంధానికి కూతురు అడ్డుగా ఉందని భావించిన సదరు మహిళ అడ్డు తొలగించుకోవాలని ప్లాన్ వేసింది. దీంతో ప్రియుడు, మరో వ్యక్తి ఆరిఫ్‌తో కలిసి ఆమె రెండ్రోజుల క్రితం ఆటోలో బాలికను తీసుకుని జాన్కంపేట్‌కు వెళ్లారు. అక్కడ బాలికపై విచక్షణారహితంగా దాడి చేశారు. చున్నీతో గొంతుకు బిగించి లాగారు. అపస్మారక స్థితికి చేరుకున్న బాలికను చూసి చనిపోయిందని భావించి అక్కడి నుంచి పరారయ్యారు. తీవ్ర గాయాలతో ఉన్న బాలికను గమనించిన స్థానికులు పోలీసుల సహాయంతో దవాఖానకు తరలించారు. మరోవైపు, సీపీ ఆదేశాలతో రంగంలోకి దిగిన పోలీసులు ఎడపల్లి నుంచి నిజామాబాద్ మార్గంలో ఉన్న అన్ని సీసీ కెమెరాల పుటేజ్‌ను పరిశీలించి నిందితులను గుర్తించారు. వారిని అరెస్టు చేసి, కోర్టులో హాజరుపరిచారు.

# షాహిన్ దవాఖానకు షోకాజ్ నోటీసులు

## వైద్యసేవలు నిలిపివేయాలని ఆదేశాలు



షోకాజ్ నోటీసులు అందజేస్తున్న అధికారి

ఖలీల్‌వాడి, మే 25: నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఖిల్లా రోడ్‌లో ఉన్న షాహిన్ దవాఖానకు జిల్లా వైద్యాధికారి తుకారాం రాథోడ్ షోకాజ్ నోటీసులు జారీ చేశారు. శనివారం రాత్రి నుంచే వైద్య సేవలు నిలిపివేయాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. కొన్ని రోజుల క్రితం వైద్యుల నిర్లక్ష్యంతో ఓ మహిళ గర్భసంచి తీసివేయాల్సి రావడంపై కలెక్టర్, జిల్లా వైద్యారోగ్యశాఖకు ఫిర్యాదు అందింది. దీంతో డీఎంహెచ్‌వో తుకారాం రాథోడ్ విచారణ చేపట్టి షోకాజ్ నోటీసులను పంపించారు. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడితే సహించేది లేదని, కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.




## నయా రూట్‌లో

# సైబర్ దోపిడీ

రెండు గంటల్లో మీ ఫోన్ బ్లాక్ అవుతుంది..

- తెలుసుకోవాలంటే 9 నొక్కండి
- మనీలాండరింగ్ కేసు నమోదయ్యింది
- సెటిల్ చేసుకో.. లేదంటే అరెస్టు అంటూ కాల్స్



సిటీబ్యూరో, మే 25(నమస్తే తెలంగాణ): మీ ఫోన్ రెండు గంటల్లో బ్లాక్ అవుతుంది.. కస్టమర్‌కేర్‌కు మీరు కనెక్ట్ అయ్యి సమస్య తెలుసుకోవాలంటే 9 నంబర్ నొక్కండి.. అంటూ ఫోన్లు వస్తున్నాయి. 9 నంబర్ నొక్కగానే.. ఒక టోల్‌ఫ్రీ నంబర్‌కు కనెక్ట్ అవుతుంది.. మీ ఫోన్ నంబర్‌తో అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయి.. ఉత్తరప్రదేశ్ లక్నోలో మీపై కేసు నమోదయ్యిందంటూ చెబుతారు.. ఈ సమాచారం నిజమని నమ్మిన కొందరు భయపడుతున్నారు. మరికొందరు అనుమానం వచ్చి ఫేక్ అనుకుంటున్నారు.

ఫెడెక్స్ కొరియర్‌లో డ్రగ్స్ సరఫరా అవుతుంటే మీ ఫోన్ నంబర్, ఆధార్ నంబర్ దొరికింది.. మీపై మనీ లాండరింగ్ కేసు నమోదయ్యిందంటూ లక్షలు, కోట్ల రూపాయలు దోచేస్తున్న సైబర్‌నేరగాళ్లు.. అదే మోసాన్ని కొత్త తరహాలో మొదలు పెట్టారు. సైబర్‌నేరగాళ్లు ప్రతి రోజూ వందల సంఖ్యలో కాల్స్ చేస్తూ మోసం చేసేందుకు స్కెచ్ వేస్తున్నారు. ఫోన్ లిఫ్టు చేయకపోతే వాట్సాప్‌కు యూపీ, ఢిల్లీకి చెందిన పోలీసు అధికారి ఫొటోను డీపీ పెట్టి.. ఫోన్ నంబర్‌ను పంపిస్తున్నారు. అలాగే, ఈ లింక్‌ను క్లిక్ చేయండి.. ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోండి.. ఈ వివరాలు చూసుకోండి.. అంటూ .ఏపీకే ఫైల్స్‌ను పంపిస్తున్నారు.

### నమ్మితే... నట్టేట ముంచేస్తారు..!

పోలీసులు ఫోన్ చేశారు.. మనం మాట్లాడకపోతే ఇబ్బంది పెడుతారనే భయంతో కొందరు నిజమని నమ్మేస్తున్నారు. మీ ఫోన్ నంబర్ బ్లాక్ అవుతుందనే మెసేజ్‌లను సర్వీస్ ప్రొవైడర్లు పంపరని, అలా ఒకవేళ అనుమానం ఉంటే, మీ సిమ్ కార్డుకు సంబంధించిన నెట్‌వర్క్ ప్రొవైడర్ కాల్ సెంటర్‌కు ఫోన్‌చేసి నివృత్తి చేసుకోవాలని పోలీసులు సూచిస్తున్నారు. గుర్తుతెలియని ఫోన్ నంబర్ల నుంచి వాట్సాప్‌కు వచ్చే మెస్సేజ్‌లు, వాట్సాప్ కాల్స్‌కు స్పందించవద్దని పోలీసులు చెబుతున్నారు.

### బ్యాంకు ఖాతాల వివరాలతో..

అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడడంతో మీ ఫోన్ నంబర్‌ను బ్లాక్ చేశామని, మీపై మనీ లాండరింగ్ కేసు నమోదయ్యిందని భయపెడుతూ బాధితుడికి సైబర్‌నేరగాళ్లు ఫోన్ చేశారు. లక్నోలోని అలామ్‌బాగ్ స్టేషన్‌లో కేసు నమోదయ్యింది. మీ ఫోన్ నంబర్, ఆధార్ కార్డుతో ఐసీఐసీఐ, హెచ్‌డీఎఫ్‌సీ, ఎస్‌బీఐలో బ్యాంకు ఖాతాలు తెరిచారు. అందులో మనీలాండరింగ్ జరిగింది.. మీపై ఫెమా, ఎఫ్‌ఎంఎల్‌ఏ యాక్ట్ కింద కేసులు నమోదయ్యాయని, వెంటనే రూ. 3.05 లక్షలు డిపాజిట్ చేయాలని, లేదంటే అరెస్టు చేస్తామంటూ బెదిరించారు. దీనిపై అనుమానం వచ్చి బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో సీసీఎస్‌లో కేసు నమోదైంది. ఇలాగే, రెండు రోజుల కిందట ఓ వ్యక్తికి వచ్చిన బెదిరింపు కాల్‌తో రూ.4 లక్షలు మోసపోయాడు. ఇటీవల ఈ కేసులు పెరుగుతున్నాయని, గుర్తుతెలియని వ్యక్తులు చేసే ఫోన్లకు భయపడొద్దని, అనుమానం ఉంటే వెంటనే తమకు సమాచారం ఇవ్వాలని పోలీసులు సూచిస్తున్నారు.

# పద్మ అవార్డుల కోసం దరఖాస్తుల ఆహ్వానం

కంఠేశ్వర్, మే 25: వివిధ రంగాల్లో విశిష్ట సేవలందించిన అభ్యర్థుల నుంచి పద్మ అవార్డుల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా యువజన, క్రీడల అధికారి ముత్తెన్న శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జాతీయ గణతంత్ర్య దినోత్సవం సందర్భంగా దరఖాస్తులు స్వీకరిస్తున్నామని, జూన్ 1వ తేదీలోపు జిల్లా యువజన క్రీడల కార్యాలయంలో నామినేషన్ ఫారాలను సమర్పించాలని సూచించారు. వివరాలకు www.padmaawards.gov.in వెబ్‌సైట్‌ను సందర్శించాలని తెలిపారు.

# నూతన పద్ధతులపై దృష్టిపెట్టాలి

## రైతులకు ఏటీఏఆర్ఐ డైరెక్టర్ డాక్టర్ షేక్ ఎన్.మీరా సూచన



మాట్లాడుతున్న ఐసీఏఆర్ – ఏటీఏఆర్ఐ డైరెక్టర్ డాక్టర్ షేక్ ఎన్.మీరా

రుద్రూర్, మే 25: విలువ ఆధారిత వ్యవసాయ పద్ధతులపై దృష్టి సారించాలని ఏటీఏఆర్ఐ డైరెక్టర్ డాక్టర్ షేక్ ఎన్.మీరా రైతులకు సూచించారు. రుద్రూర్ కేవీకేను శనివారం సందర్శించిన ఆయన రైతులతో మాట్లాడారు. మట్టి ప్రయోగశాలను ప్రారంభించి, వర్మి కంపోస్టు తయారీ, అంటు కట్టు మామిడి తోటలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వ్యవసాయంలో ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకోవడంలో ఇక్కడి రైతులు ముందున్నారని రైతులు, మహిళా రైతులను అభినందించారు. రైతులు పండించిన పంటను మార్కెట్‌లో విక్రయించడమే కాకుండా ఆన్‌లైన్‌లో కూడా విక్రయించేలా కృషిచేయాలన్నారు. ప్రపంచంలో ఏదేశంలో కేవీకేలు రైతులకు అందుబాటులో లేవన్నారు. అనంతరం కేవీకే ద్వారా ఎస్సీ ఉప ప్రణాళికలో భాగ్యనగర్ టైలరింగ్‌లో శిక్షణ తీసుకున్న మహిళలకు సర్టిఫికెట్లు, కుట్టుమిషన్లను అందజేశారు. కార్యక్రమంలో నాబార్డ్ నిజామాబాద్ డీడీఎం ఎస్.ప్రవీణ్, బెల్లంపల్లి ప్రోగ్రాం కోఆర్డినేటర్ డా.శివకృష్ణ, రుద్రూర్ కేవీకే ప్రోగ్రాం కోఆర్డినేటర్ డా.అంజయ్య, సీఎఫ్ఎస్‌టీ అసోసియేట్ హెడ్ డా.కల్పన, కేవీకే ఉద్యాన విభాగం శాస్త్రవేత్త డా.వెంకటరాజ్‌కుమార్, విస్తరణ విభాగం శాస్త్రవేత్త డా.ఎం.శ్వేత, సస్యరక్షణ విభాగం శాస్త్రవేత్త డా.విజయ్‌కుమార్, రైతులు పాల్గొన్నారు.

# కామారెడ్డి డీఎంహెచ్‌వో సస్పెన్షన్

## ఉత్తర్వులు జారీ చేసిన వైద్యారోగ్యశాఖ కార్యదర్శి




కామారెడ్డి, మే 25: కామారెడ్డి జిల్లా వైద్యాధికారి డాక్టర్ లక్ష్మణ్‌సింగ్‌పై సస్పెన్షన్ వేటు పడింది. మహిళా వైద్యులను లైంగికంగా వేధించినట్లు తేలడంతో రాష్ట్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమశాఖ ప్రభుత్వ కార్యదర్శి క్రిస్టినా జెడ్ చొంగ్తూ శనివారం సస్పెన్షన్ ఉత్తర్వులు జారీ చేశారు. తమపై డీఎంహెచ్‌వో లైంగిక వేధింపులకు పాల్పడుతున్నాడని 15 రోజుల క్రితం పీహెచ్‌సీలో పనిచేస్తున్న మహిళా మెడికల్ ఆఫీసర్లు ఉన్నతాధికారులతోపాటు జిల్లా కలెక్టర్, ఎస్పీలకు ఫిర్యాదు చేశారు. అనంతరం దేవునిపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో ఈ నెల 15న ఆరోగ్యశాఖ అడిషనల్ డైరెక్టర్ అమర్‌సింగ్ నాయక్ కామారెడ్డి వచ్చి విచారణ చేపట్టారు. అదే రోజు సాయంత్రం పోలీసులు డాక్టర్ లక్ష్మణ్‌సింగ్‌ను అదుపులోకి తీసుకొని 16న కోర్టులో ప్రవేశపెట్టగా బెయిల్‌పై బయటికి వచ్చారు. విచారణ అధికారితోపాటు కలెక్టర్, ఎస్పీ ఇచ్చిన నివేదికతో డీఎంహెచ్‌వోను సస్పెండ్ చేస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేశారు.


KL UNIVERSITY (DEEMED TO BE) vijayawada | KLH UNIVERSITY (DEEMED TO BE) Hyderabad

#WeAreFutureReady

NAAC A++ ACCREDITED BY GRADE | RECOGNISED AS CATEGORY 1 UNIVERSITY BY UGC, STATUTORY BODY OF MHRD | 44 YEARS OF EDUCATIONAL LEADERSHIP 2023 | nirf 28 AMONG ALL UNIVERSITIES

KONERU LAKSHMAIAH EDUCATION FOUNDATION (DEEMED TO BE UNIVERSITY)

INDIA'S NO.1 CHOICE FOR CAREER ORIENTED EDUCATION (PLACEMENTS & HIGHER STUDIES)

4 students of Vijayawada campus & 3 students of Hyderabad Campus are placed with

₹51 LAKH PER ANNUM

SUCCESSFULLY PLACED ALL ELIGIBLE & REGISTERED STUDENTS IN 2023-24 ACADEMIC YEAR

PLACEMENT STATISTICS 2023-24

50.57 CTC HIGHEST PAY PACKAGE | 8.4 LPA AVERAGE PAY PACKAGE | 1600+ Super Dream & Dream Offers | 900+ Industries Connected across National & international | 600+ Pre Final Year Students Placement Offers | 1200+ Students placed in 2023-24 with CTC above 10 LPA.

Marquee Companies with Salaries around 60 Lakhs | Super Dream Companies with Salaries around 40 Lakhs | Dream Companies with Salaries around 10 Lakhs

128+ Startups | 100+ Accelerators - National & International | 20 crores funding for Startups | 27000 sft Incubation Space | 10000 sft Fab Lab

Skill Development
- 32 skill centers and academies on campus
- 8820 job offers from top companies in 2022-23 and 2023-24
- 15755 students attained global certifications.
- INR 60 Lakhs CTC Highest pay achievedThrough Skill based hiring in 2023

Research & Development
- 38,284 Publications.
- 88,181 Citations.
- 932 Published Patents.
- 408 Books and Book Chapters Published.
- 85.6 Crores Funded Projects.
- 26 Young Scientist Awardees.
- 20 Women Scientist Awardees.
- 7 UGC Research Awardees.
- 15 Granted Patents.
- 36 Research Centers of Excellence.

Faculty
- 12 of our faculty are among the Top 2% of the World's Top Researchers
- 1400+ Eminent Faculty
- 750+ Doctoral Professors
- 520+ Pursuing Ph.D.
- 360+ Faculty from Across the Globe
- 12+ Years of Average Experience Faculty with Industrial & Teaching Experience
- 20% Courses taught by Industry experts
- 15:1 Student-to-Faculty Ratio

Global Connect
- 92 Global Universities Partnerships
- 36 Country Students
- 362 International Research Supervisors
- 406 Internships Abroad
- 258 International Visiting Faculties Acceptance
- 812 International Students


Academics
- Fully Flexible Choice Based Credit System
- Learners' Centric Academic Environment
- Outcome Based Education (OBE)
- Design your own Degree
- Degree with Specialization
- Degree with Honor & Minors
- Option for Change of Branch
- Credits for MOOCs
- Credit Transfer
- Higher Order Teaching Pedagogies
- Blended learning
- Flipped Classroom
- Project based Learning
- Capstone Projects
- Peer Mentoring & Learning
- Lab Taken to Class

Outreach (Smart Village Program)
- 112 Adopted Villages
- 323 Gross Root Innovations
- 104 NGO'S Collaborations
- 32 Govt. Dept Collaborations
- 51 Rural Dev. Programs
- 10.12 Crores Worth of Societal Research

100 CRORES WORTH OF MERIT SCHOLARSHIPS FOR ALL REGISTERED & ELIGIBLE CANDIDATES.

DESIGN YOUR OWN DEGREE
Degree with -Specialization -Minor Program -Double Major
Dual Degree with -Semester abroad programs -Twinning Programs in International Universities (2+2 Or 3+1)

INTERNATIONAL PROGRAM FOR STUDENTS
SEMESTER ABROAD | STUDY TOURS | STUDENT EXCHANGE | INTERNSHIP ABROAD | CUSTOMIZED SUMMER INTERNSHIP



4000+ STUDENTS PLACED IN 400+ COMPANIES WITH A PACKAGE OF 12-51 LAKH

Program we offer: Engineering | Management | Agriculture | Architecture | Law | Commerce | Fine Arts | Pharmacy | Science & Humanities

SCAN TO APPLY

DIRECTOR OF ADMISSIONS: 9490361111 ADMISSIONS OPEN FOR 2024-25

ADMISSIONS HELP DESK : 9550344777 | 7997998378 | 9133925000 | 9133926000 | 9154967918 | 7997998380 | 7997998382 | 7997995708